పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు

ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి

తాండూరు రూరల్, జనవరి 20 : సంక్షేమ, అభివృద్ధి పనులు పార్టీలకు అతీతంగా జరగాల్సిన అవసరం ఉన్నదని ఎమ్మెల్సీ పి.మహేందర్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం తాండూరు ఎంపీపీ అనితాగౌడ్ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. సర్పంచ్‌ల పదవీ కాలం ఈ నెలతో ముగుస్తుండడంతో మండలంలోని పలువురు సర్పంచ్‌లను వారు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిందని, ఆయా గ్రామాలను ఐదేండ్ల పాటు సర్పంచ్‌లు ఎంతో అభివృద్ధి చేశారని, అందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సంపూర్ణ సహకారం అందించడం అభినందనీయమన్నారు. మండల సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కోటా కింద ప్రభుత్వం రూ.10 కోట్లు మంజూరు చేయనున్నదని తెలిపారు. అనంతరం ఎంపీపీ అనితాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌గౌడ్ మాట్లాడారు. అంతకుముందు సమావేశంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమస్యలు ఏకరువు పెట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ స్వరూపావెంకట్‌రాంరెడ్డి, తహసీల్దార్ తారాసింగ్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మహిపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి పరామర్శ

ధారూరు : మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ (ఎంఎంఆర్) మొగిలి మహిపాల్‌రెడ్డి శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి శనివారం గ్రామానికి వెళ్లి ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. మంత్రి వెంట ధారూరు మండల నాయకులు వేణు గోపాల్ రెడ్డి, నరోత్తంరెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

శ్రీరాముడి మహా శోభాయాత్రకు రూ.3లక్షలు



ఉత్సవ కమిటీ వారికి రూ.3లక్షలు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, జనవరి 20 : అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ఈ నెల 22న పరిగిలో నిర్వహించే శ్రీరాముడి మహా శోభాయాత్రలో పాల్గొనాలని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డిలను ఉత్సవ కమిటీ నాయకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ రంజిత్‌రెడ్డి, తన తరపున ఉత్సవ కమిటీ వారికి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి రూ.3లక్షలు అందజేశారు.

23న సర్పంచ్‌ల సన్మానం

పరిగిలోని బృందావన్‌గార్డెన్‌లో ఈ నెల 23న ఉదయం 11.30 గంటలకు జరిగే సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమానికి హాజరు కావాలని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిలను సర్పంచ్‌లు ఆహ్వానించారు. ఈ మేరకు వారికి సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌వర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌లు వెంకట్రాంకృష్ణారెడ్డి, వెంకటయ్య, ప్రవీణ్, రాంచంద్రయ్య ఆహ్వానాలు అందజేశారు.

టీజీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

పరిగి : క్యాలెండర్‌లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, జనవరి 20 : తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం రూపొందించిన 2024 డైరీ, క్యాలెండర్లను శనివారం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిమ్యానాయక్, ప్రధాన కార్యదర్శి కల్యానాయక్, ఎంఈవో హరిశ్చందర్, జీహెచ్‌ఎంలు ఎం.గోపాల్, హరిలాల్, శంకర్, లాల్యా, నాయకులు సూర్య, దాస్య, రాందాస్, హన్మంతు, వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుకు కృషి

పరిగి టౌన్ : పరిగి సర్కారు దవాఖాన అభివృద్ధి పనుల కోసం కోటి రూపాయల నిధులు మంజూరు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని, రోగుల విశ్రాంతి గది కోసం పది లక్షల రూపాయలు మంజూరు చేయిస్తానని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం పరిగి సర్కారు దవాఖానను సందర్శించి వైద్య సేవలు, కావాల్సిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. దవాఖానకు వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mirjapur Village కి చెందిన MD Laal Pasha S/o MD Ismail, age 36 years, Occ: Business, R/o H.No.2-59, Mirjapur Village of Kosgi Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY

The residential open plot No.22 admeasuring 216.33 Sq.Yrds., out of Sy.No.60/a/2, situated at Ravulapally Village Shivara of Kodangal Mandal, Vikarabad Dist which is bounded as under : **East:** Plot No.23, **West:** 15 Ft Road, **North:** Plot No.21, **South:** 100 Ft road to Doulthabad.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

పిల్లలు పాఠశాలకు వచ్చేలా సహకరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం రాములు

దోమ, జనవరి 20 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు రాములు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ పిల్లల ప్రతిభను తెలుసుకునేందుకు టీచర్స్, పేరెంట్స్ మీటింగ్ ఉపయోగపడుతుందన్నారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులు సహకరించాలని ఆయన కోరారు. పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఎస్ఎంసీ చైర్మన్ల గడువు ముగిసిన సందర్భంగా నూతన ఎస్ఎంసీ చైర్మన్ల ఎన్నికల నిమిత్తం శనివారం నోటిఫికేషన్ విడుదల చేశామని తెలిపారు. చైర్మన్ ఎన్నికల్లో విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో చైర్మన్ జ్యోతి, పాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Bodabanda Thanda, Namdarpur కి చెందిన Mudavath Naveen S/o Mudavath Shankar, age 21 years, Occ: Business, R/o H.No.3-31/1, Bodabanda Thanda, Namdarpur, Bomraspet Mandal, Vikarbad Dist., **Applicant/ Borrower** Mudavath Naveen S/o Mudavath Shankar, age 21 years, Occ: Business, R/o H.No.3-31/1, Bodabanda Thanda, Namdarpur, Bomraspet Mandal, Vikarabad Dist., **Co-Borrower/Prop.Holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing H.No. 1-5/82, Assessment No.34, Constructed in plot admeasuring 356.27 Sq.Yrds., having built up area of 2329.25 SFT., situated at Namdarpur Village, Medichettu Thanda GP, Bomraspet Mandal, Vikarabad Dist which is bounded as under : **East:** Main Road, **West:** Land of Shankar, **North:** Land of Shankar. **South:** House of M. Sanju

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బొంరాస్‌పేటలో ఓటరు నమోదును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్ : పులుమద్దిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

తప్పులు లేని ఓటరు జాబితా కావాలి

◆ అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, రాహుల్‌శర్మ ◆ గ్రామాల్లో ఓటరు నమోదుకు ప్రత్యేక కేంద్రాలు ◆ పరిశీలిస్తున్న అధికారులు

బొంరాస్‌పేట, జనవరి 20 : ఎలాంటి తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ ఆదేశించారు. ఓటరు నమోదు కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాలను ఆయన శనివారం పరిశీలించారు. మండలంలోని మెట్లకుంట, బొంరాస్‌పేట గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ బీఎల్‌వోలు నమోదు చేసుకుంటున్న ఓటర్ల నమోదును అడిగి తెలుసుకున్నారు. జనవరి 1వ తేదీ నాటికి 18 ఏండ్లు నిండిన యువతీయువకుల నుంచి ఓటు హక్కు కోసం దరఖాస్తులు స్వీకరించడంతో పాటు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు, రెండుసార్లు వచ్చిన పేర్లు, మృతి చెందిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని బీఎల్‌వోలకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ వెంకటేశ్, ఆర్ఐ రవిచారి ఉన్నారు.

ఓటరు జాబితాలో పేర్లను తొలగించాలి

వికారాబాద్ : ఓటరు జాబితాలో డబుల్ ఓట్లు ఉన్నవారి ఇంటికెళ్లి వారి అనుమతితో పేర్లను తొలగించాలని అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ బీఎల్‌వోలకు సూచించారు. ప్రత్యేక ఓటరు నమోదులో భాగంగా శనివారం ఆయన మండలంలోని పులమద్దిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట తహసీల్దార్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, బీఎల్‌వోలు తదితరులు ఉన్నారు.

దరఖాస్తులు అందజేయాలి

పరిగి : ఓటర్ల నమోదు, మార్పు, చేర్పులకు సంబంధించి ప్రత్యేక శిబిరాల్లో దరఖాస్తు చేసుకోవాలని వికారాబాద్ ఆర్‌డీవో విజయకుమారి సూచించారు. శనివారం పరిగిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 18 ఏండ్లు నిండిన యువతీయువకులు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

మర్పల్లి, : 18 ఏండ్లు నిండిన యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ గణేశ్ అన్నారు. శనివారం మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను తహసీల్దార్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శని, ఆదివారం రెండు రోజులు గ్రామాల్లో ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు 2024 జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, అలాగే తప్పులు ఉంటే సరి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

ధారూరు : మండలంలో నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ భువనేశ్వర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నాగారం, దోర్నాల్ బూత్‌స్థాయి ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. 18 ఏండ్లు నిండిన యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఫారం-6ను నింపి బూత్‌స్థాయి అధికారికి అందజేయాలన్నారు. కార్యక్రమంలో నాగారం పంచాయతీ కార్యదర్శి సూరిబాబు, బీఎల్‌వోలు సునీత తదితరులు ఉన్నారు.

పకడ్బందీగా నిర్వహించాలి

కొడంగల్: ఓటరు నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ బూత్ లెవల్ అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని కస్తూర్‌పల్లి, ఇందనూర్, రావులపల్లి తదితర గ్రామాల్లో ఆయన ఓటరు నమోదును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.

విద్యార్థులతో భారీ మానవహారం

వికారాబాద్‌లో రామహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

వికారాబాద్, జనవరి 20 : ఆధ్యాత్మిక సేవా మండలి ఆధ్వర్యంలో శనివారం ఉదయం ప్రైవేట్ విద్యా సంస్థల విద్యార్థులతో పట్టణంలో భారీ మానవహారం(రామహారం) నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా నుంచి ఎంఆర్‌పీ చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా విద్యార్థులు మానవహారంగా నిల్చుని జై శ్రీరాం.. జై శ్రీరాం.. అంటూ నినాదాలు చేస్తూ పట్టణమంతా తిరిగారు. ఈ నెల 22న అయోధ్యలో జరిగే శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంపై అవగాహన కల్పించేలా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక సేవా మండలి అధ్యక్షుడు రాజు, మాధవ రెడ్డి, వెంకట్, విద్యా సంస్థల ప్రతినిధులు జయదేవ్, శ్రీనివాస్, నాగయ్య, వెంకట్ రెడ్డి, వేణు గోపాల్, బసవరాజ్, చంద్ర శేఖర్ రెడ్డి, తిరుమలేశ్ విద్యార్థులు, అధ్యాపకులు, కరెస్పాండెంట్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాక్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ

దోమ.జనవరి 20 : మండల పరిధిలోని కిష్టాపూర్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థుల చేత మాక్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణను నిర్వహించినట్లు హెచ్‌ఎం లాల్యానాయక్ తెలిపారు. కిష్టాపూర్ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతి విద్యార్థుల్లో పది మంది ఎన్నికల అధికారులుగా విధులు నిర్వహించి మాక్ పోలింగ్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.. పాఠశాల స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఎన్నికల విధానంపై అవగాహన ఏర్పడుతుందన్నారు. పాఠశాలలో మొత్తం 221 మంది విద్యార్థులు ఉండగా 181 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 84 శాతం ఓటింగ్ నమోదు కాగా పోటీలో ఉన్న వారిలో ప్రవీణ్ అత్యధిక మెజారిటీ సాధించి మొదటి స్థానంలో నిలిచాడని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో నైపుణ్యం కలిగి ఉండాలనే దృక్పథంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించామని హెచ్‌ఎం పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణను సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలు శ్రీలత పర్యవేక్షించారు.

కిష్టాపూర్ పాఠశాలలో మాక్ పోలింగ్‌లో ఓటు వినియోగించుకుంటున్న విద్యార్థి

వైద్యం వికటించి యువతి మృతి ఘటనపై స్పందించిన అధికారులు

మెడికల్ షాప్‌లో తనిఖీ చేస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్

దోమ, జనవరి 20 : మండల పరిధిలోని పాలేపల్లికి చెందిన లక్ష్మి (18)కి వైద్యం వికటించి శుక్రవారం మృతి చెందిన ఘటనపై శనివారం వికారాబాద్ జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ మండల కేంద్రంలోని ఎంఆర్ఎస్ మెడికల్ షాప్‌లో తనిఖీ నిర్వహించి పలు రికార్డులు, మందులను పరిశీలించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతి మృతికి కారణమైన మందులు ఎంఆర్ఎస్ మెడికల్‌లో ఉన్నాయా లేదా అనే కోణంలో విచారణ చేపట్టామన్నారు. పూర్తి స్థాయిలో అన్ని రకాల రిపోర్టులు వచ్చిన అనంతరం కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తామన్నారు. కార్యక్రమంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్, మెడికల్ యజమాని భాస్కర్ పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

బొంరాస్‌పేట, జనవరి 20 : కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం హైదరాబాద్ అప్పా జంక్షన్ సమీపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ దుద్యాల మండల అధ్యక్షుడు చాంద్‌పాషా, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, తాలుకా, మండల యూత్ అధ్యక్షులు నరేశ్‌గౌడ్, మహేందర్, బీసీ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు రవిగౌడ్, సలాం, సోంనాథ్, మల్లేశ్‌గౌడ్ తదితరులు కేక్ కట్ చేసి మాజీ ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యకర్తలు

రేషన్ బియ్యం పట్టివేత

కొడంగల్, జనవరి 20 : రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేసిన ప్రాంతాల్లో జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్‌చార్జి ఎస్సై ప్రశాంత్‌వర్ధన్, బృందం సభ్యులు దాడులు నిర్వహించారు. రేషన్ బియ్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు కొడంగల్, దౌల్తాబాద్ మండలాల్లోని కస్తూర్‌పల్లి, అంత్వార్, గుండుమాల్ గ్రామాల్లో ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉన్నాయనే పక్కా సమాచారంతో మూడు చోట్ల దాడులు నిర్వహించి 108 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ గణపతి సమక్షంలో పంచనామా నిర్వహించి ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

వార్డులను పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

వార్డులో సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

వికారాబాద్, జనవరి 20 : మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల తెలిపారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 17, 19, 20, 29, 31 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. ఆయా వార్డుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, అక్కడ నెలకొన్న సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ సమస్యలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి వార్డులను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్, కమిషనర్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్లు గాయత్రి లక్ష్మణ్, మురళి, నాయకులు అరుణ్‌కుమార్, సంతోశ్‌కుమార్, లక్ష్మణ్, లక్ష్మణ్, దీపు, సురేశ్, మధు, ఆసిఫ్, రెడ్యానాయక్, దీపు, సందీప్, సిబ్బంది ఉదయ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సజావుగా నవోదయ పరీక్ష

తాండూరు: పరీక్షా కేంద్రం వద్ద హాల్ టికెట్ నంబర్లను చూసుకుంటున్న విద్యార్థులు

తాండూరు, జనవరి 20: తాండూరులో శనివారం జరిగిన నవోదయ ప్రవేశ పరీక్ష సజావుగా ముగిసింది. 2024-25 సంవత్సరానికి తాండూరు పట్టణంలో ఏర్పాటు చేసిన నాలుగు కేంద్రాల్లో 928 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 640 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేరు. దీంతో 288 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు అధికారులు తెలిపారు.

కొడంగల్ : నవోదయ ప్రవేశ పరీక్ష సజావుగా కొనసాగింది. శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నవోదయ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో మొత్తం 180 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 149 మంది పరీక్షకు హాజరయ్యారని పరీక్ష కేంద్రం నిర్వాహకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసన్న తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంఈవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్

వికారాబాద్, జనవరి 20 : పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని వికారాబాద్ డీఎస్పీ నర్సింహులు తెలిపారు. శనివారం సాయంత్రం వికారాబాద్‌లోని సుభాష్‌నగర్ కాలనీలో 86 మంది పోలీసులతో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రోడ్డు ప్రమాదాలు, హెల్మెట్, ఈ చలాన్స్, సీసీ కెమెరాలు తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. 200 ఇండ్లను పరిశీలించామన్నారు. అనుమతి పత్రాలు లేని 44 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను సీజ్ చేశామన్నారు. అనుమతి పత్రాలను చూపించి, ఈ చలాన్‌లు క్లియర్ చేసుకొని తమ వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్డన్ సెర్చ్‌లో ముగ్గురు సీఐలు, ఏడుగురు ఎస్సైలు, ఐదుగురు ఏఎస్సైలు, 60 మంది పోలీస్ కానిస్టేబుళ్లు ఉన్నారన్నారు.

అనుమతి పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసిన పోలీసులు

బాల్యవివాహాలను నిర్మూలించాలి

మాట్లాడుతున్న ఎస్‌వో దేవి, ఉపాధ్యాయులు

కులకచర్ల, జనవరి 20 : బాల్యవివాహాలను నిర్మూలించాలని కులకచర్ల కస్తూర్బాగాంధీ పాఠశాల ఎస్‌వో దేవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. బాలికలకు చిన్నతనంలో వివాహాలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. బాల్యవివాహాలు చేస్తున్నట్లు తెలిస్తే 1098కి లేదా 100కు డయల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో కస్తూర్బాగాంధీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

29న పాఠశాల విద్యా కమిటీలకు ఎన్నిక

ఎస్ఎంసీలకు ఎన్నికల నోటిఫికేషన్‌ను వెలువరిస్తున్న ఎంఈవో హబీబ్ అహ్మద్

కులకచర్ల, జనవరి 20 : పాఠశాలల విద్యా కమిటీల ఎన్నికలు ఈ నెల 29న నిర్వహిస్తున్నట్లు కులకచర్ల ఎంఈవో హబీబ్ అహ్మద్ తెలిపారు. శనివారం కులకచర్ల లోని బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యా కమిటీ ఎన్నికల నోటిఫికేషన్‌ను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నియమావళిని అనుసరించి అన్ని పాఠశాలల్లో కమిటీ ఎన్నికలు నిర్వహిస్తారన్నారు. ఎన్నికల్లో పోటీ చేయాలంటే వారి పిల్లలు పాఠశాలల్లో చదువుతూ ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల పీడీ ఖాజా, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌గౌడ్, సీఆర్పీ గాంగ్యానాయక్ పాల్గొన్నారు.

వంద శాతం పన్నులు వసూలు చేయాలి

గుంతబాసుపల్లిలో పశువుల నీటి తొట్టిని శుభ్రం చేయిస్తున్న డీఎల్‌పీవో

తాండూరు రూరల్, జనవరి 20 : పంచాయతీల్లో వంద శాతం పన్నులు వసూలు చేయాలని తాండూరు డీఎల్‌పీవో శంకర్ నాయక్ పంచాయతీ కార్యదర్